క్రైస్ కథోత్సవం - 2006 కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

కంచికి చేరని కథ



కొట్టి రామారావు

"ఎక్స్యూజ్‌మి, మేడమ్... మీతో కొంచెం మాట్లాడాలి" ఒక ఆగంతకుడు. అనుపమ ఆగి వెనుతిరిగి చూసింది. రోజూ లైబ్రరీలో కనిపిస్తాడు, కాని అతనెవరో తనకు తెలియదు. సమీపించాడు. తనలాగానే అతని చేతిలోనూ లైబ్రరీ పుస్తకాలున్నాయి.

"నా పేరు మోహనరావు. నేను కార్పోరేషన్‌లో ఇంజనీరుగా పనిచేస్తున్నాను".

"చెప్పండి"

"అక్కడ ఆ స్టెప్స్ దగ్గర కూర్చొందాం, రండి".

అనుపమ కొంచెం సంశయించింది. 'ఎవరో ఇతను ! నాతో ఇతనికి ఏం పని'? అనుకుంటూనే అతన్ని అనుసరించింది. స్టెప్స్‌కి ప్రక్కగా, దారికి అడ్డు లేకుండా కూర్చున్నారు. వారానికి మూడు రోజులు అనుపమ ఆ లైబ్రరీకి వస్తుంది. వచ్చినప్పుడల్లా అతను కనిపిస్తూనే ఉంటాడు.

15/7/2007 న విజయవాడలో జరిగిన శ్రీ పోలుకొండ మంగతాయారు స్మారక విశిష్ట కవితా పోటీలలో 'విశిష్ట కవిత' గా ఎన్నికైన కవిత

మెతుకుదాత

మెతుకు మనిషిని శాసిస్తుంది
మనిషి శ్వాసకు మూలమవుతుంది
కష్టజీవి చెమట బిందువవుతుంది
యోగికీ, భోగికీ తానే
ఆధార భూతమవుతుంది
ఉన్నవాడికి పన్నీరవుతుంది
లేనివాడికి కన్నీరవుతుంది
సంపన్నుడి మెలేసే మీసమవుతుంది
అన్నార్థుల ఆఖరి కేకవుతుంది
మెతుకు మూలం పంటై
జీవితాన్నే పండిస్తుంది
ఆకలి తీర్చే అమ్మవుతుంది
మెతుకు వెతుకులాటే పోరాటమైతే
దొరికిన అన్నమే అమృతమవుతుంది
తృప్తి పడితే అదే స్వర్గమవుతుంది
పరబ్రహ్మ స్వరూపమవుతుంది
ఆశ మెతుకు దాటితే
జీవితం నరకమవుతుంది
అందుకే మెతుకు సూక్తమవుతుంది (అన్న సూక్తం)
జీవన సూత్రమవుతుంది
మెతుకు దాత కన్నెర్రజేస్తే
బ్రతుకే ఒక ప్రశ్నవుతుంది - చితికి చితికి శిథిలమవుతుంది
నీటికోసం నింగివంకా - పంటకోసం నేలవంకా
ఆశగా ఎదురు చూస్తూ - పొలం చుట్టూ పరిభ్రమిస్తూ
పరిశ్రమించే దేహయంత్రం - ఆగిపోతే ! ఆరిపోతే !
మెతుకు లేదు ! బ్రతుకు లేదు - మెతుకునిచ్చే రైతుకిప్పుడు
కడుపు (కరెంటు) కోతను కలుగజేస్తే
జీవకోటికి శాశ్వతంగా
అంధకారమే మిగులుతుంది !

- డా॥యస్.వి.యస్.చారి

"నేనూ, మీరూ లైబ్రరీకి వచ్చి నప్పుడల్లా కలుస్తున్నాం, మాట్లాడుకోక పోయినా... మీరొక విషయం గమనించారో లేదో... మీరు చదివి తిరిగి ఇచ్చిన పుస్తకాలే నేనూ తీసుకుని వెళ్తున్నాను. అప్పుడప్పుడూ నేను తెచ్చి ఇచ్చిన పుస్తకాలే మీరు తీసుకుని వెళ్తున్నారు. చదవడంలో మనటేస్ట్ కలుస్తున్నాయ్, చిత్రంగా లేదూ?"

దీనికి అనుపమ నమాధానం ఏం చెప్తుంది? తాను శరత్, విశ్వనాథ, గోపీచంద్, రావి శాస్త్రి, కొ.కు, రంగనాయకమ్మ మొదలైన వారి రచన లెక్కువగా చదువుతుంది. అవే అతనూ చదువుతున్నాడన్నమాట. ఇదంత విశేషమా? అఫ్‌కోర్స్, టీవీల మయమై పోయిన ఈ రోజుల్లో లైబ్రరీ పుస్తకాలు చదవడం, అదీ పైవారి రచనలు చదవడం, ప్రత్యేకించి అభినందించవలసిందే, కానీ....

"చాలా సంతోషమండీ, ఈ కో ఇన్సిడెన్సికి !"

నేటి సాహిత్యం మీద, యువతరం వింత పోకడల మీద కొంత చర్చ జరిగింది. ఇద్దరి అభిప్రాయాలు కలిశాయి. అప్పు డప్పుడూ లైబ్రరీలో కలుస్తూనే ఉన్నారు. కొన్ని వారాలు గడిచాయి, ఈ లైబ్రరీ సంభాషణలతో.

అప్పుడప్పుడూ మాట్లాడుకునే మాటల్లో ఇద్దరి వ్యక్తిగత విషయాలు - కొన్ని తెలిశాయి, ఇద్దరికీ. అంటే అనుపమ పని చేస్తున్న ఆఫీసు, తన విడాకుల సంగతి, అట్లాగే మోహనరావుకి పెళ్ళై నట్లు, ఇద్దరు పిల్లలున్నట్లు కూడా. ఉన్నట్టుండి ఒకరోజున మోహనరావు "అనుపమగారూ, రేపు ఆదివారం టాంక్‌బండ్ దగ్గర కలుద్దాం, వస్తారా?" కొంచెం ఆలోచించి అనుపమ "సరే, అలాగే" నంది.

అనుకున్న టైముకి ఇద్దరూ కలిశారు. కొంతసేపయ్యాక "అనుపమ గారూ, ఒక విషయం అడుగుతాను, ఏమీ అనుకోరుకదా!"

కొంతసేపాగి "అడగండి".

కొంతసేపు మౌనం. చివరకు

"అనుపమగారూ నాకు మీరంటే చాలా ఇష్టం. మీ టేస్ట్, మీ ఇండివిడ్యువాలిటీ, మీ సాహిత్యప్రియత్వం - అన్నీ నాకు చాలా నచ్చాయి. నా గురించి మీ అభిప్రాయం ఏమిటి?"

"నాగురించి మీ కాంప్లిమెంట్స్‌కి థ్యాంక్స్. మీరూ సహృదయులు, సాహిత్యప్రియులు. సాహిత్యాభిలాష, సాహిత్య సృష్టి చేసే వాళ్ళలో మామూలు వాళ్ళ కన్నా మంచితనం ఎక్కువ ఉంటుందని మీలాగే నేనూ నమ్ముతాను. ఆ రకంగా మీరంటే నాకూ ఎంతో గౌరవం..."

"గౌరవంవరకేనా? ఇంకేంలేదా?"

ఇంకేం కావాలి మీకు ? నేను అంతకన్నా మీకేం ఇవ్వగలను?"

కొంచెం ఆగాడు మోహనరావు. ధైర్యం చేశాడు.

"అన్యథా భావించకండి, నాకు మీరే కావాలి. నేను మిమ్మల్ని పెళ్ళి చేసు కోవాలని కోరుకుంటున్నాను."

అనుపమ నిశ్చేష్టురాలయింది. ఇటువంటిది ఆమె కలలో కూడా ఊహించలేదు. నిప్పుని కడిగే బ్రాహ్మణకుటుంబం నుంచి వచ్చినవాడు, తల్లి దండ్రులకు ఏకైక పుత్రుడు, మంచి రంగు, స్ఫురద్రూపి, అందానికి మారు పేరుగా నిలిచినవాడు. పెళ్ళై ఇద్దరు సంతానంతో సొంత ఇంట్లో, మంచి ఉద్యోగంలో హాయిగా ఉన్న ఇతడా... నన్ను - ఈ అభాగ్యురాలిని, అందానికి ఆమడ దూరంలో, తల్లిదండ్రులను వదిలి ఎక్కడో తల దాచుకుంటూ, ఒంటరి జీవితం వెళ్ళబుచ్చుతున్న దాన్ని....! అసంభవం!!

"ఏమిటి మీరంటున్నది? నన్నాట పట్టిస్తున్నారా ? దీనికి నేనే దొరికానా మీకు ?" కొంచెం కోపంగా, బాధగా....

"ఏ మాత్రం కాదు. నేను చాలా సిన్సియర్‌గా అడుగుతున్నాను. మీరంగీక రిస్తే, నా భార్య అంగీకారం తీసుకుని మనం పెళ్ళి చేసుకోవచ్చు..."

"ఇది మరీ విడ్డూరంగా ఉంది, మోహనరావుగారు! ఏభార్య అయినా తన మెడమీద కత్తి పెట్టించుకుంటుందా?"

"నేను చెప్పేది... ముమ్మాటికి నిజం. మీరే చూద్దురు గాని. బుధవారం మనకు సెలవు.మీ అడ్రస్ చెబితే అక్కడికే వచ్చి పికప్ చేసుకొని మా ఇంటికి తీసు కుని వెళ్తాను. ఆమె ఎదురుగానే ఈ వ్యవహారం సెటిల్ చేసు కుందాం... మీ అంగీ కారమే ముఖ్యం".

"సరే అట్లాగే చేద్దాం. నా అంగీ కారం మీ భార్యను చూశాక, ఆమె అభిప్రాయం తెలుసు కున్నాకే చెబుతాను.."

"ఓకే"

ఇద్దరూ ఎవరిదారిన వాళ్ళు వెళ్ళి పోయారు.....

❖ ❖ ❖

అనుపమకు ఇది కలా, నిజమా అని పిస్తున్నది. మోహనరావు ఇంటికి వెళ్ళాక అన్నీ తెలుస్తాయిలే అని సంతృప్తి పడింది. బుధ వారం సాయంత్రం 4:00 గంటలకు మోహన రావు వచ్చి తన కారులో అనుపమను తీసుకుని వెళ్ళాడు. హబ్సిగూడాలో ఉన్న అతని ఇంటి ముందు కారు ఆపాడు. దిగి గేటు తీసుకుని హాల్లోకి ప్రవేశించారు. అనుపమ ఇల్లంతా పరికించి చూసింది. ఒక ప్రక్క పుస్తకాల బీరువా, తెలుగు పత్రికలున్న టీపాయి. ఎంతో తీర్చిదిద్దినట్లున్న ఇల్లు. ఆ దంపతుల ఈస్తటిక్ సెన్స్‌కి అబ్బుర పడింది. లో వాయిస్‌లో రఫీ పాట వస్తోంది.... "మేరే ప్రేమ్ పత్ర్ పఢ్ కర్ నారాజ్ నహో...", సందర్భానికి తగిన పాటా ! అనుపమకు నవ్వొచ్చింది.

ఇంతలో.... హాల్లో ఒక మెరుపు మెరిసింది. సాధారణంగా మెరుపు మెరిసి మాయమైపోతుంది. కానీ ఇది అలాంటిది కాదు. హాలంతా వెలుగుతో నింపేసింది.. ట్రేలో మూడు కాఫీలు తీసుకుని ఒక యువతి హాల్లోకి ప్రవేశించింది. ఆమె మేనిఛాయ ముందు బంగారం వెలవెల పోతున్నట్లు పెట్టుకున్న నగలే మరుగున పడిపోయాయి. గోల్డెన్ కలర్ చీర ఆమె రంగులో కలిసి 'ఉన్నట్టా, లేనట్టా' అన్న ట్టున్నది. బ్లౌజ్‌దీ అదే పరిస్థితి. తగినంత ఎత్తు, చిరునవ్వులు చిందినూ్తా నడచి వస్తుంటే దివి నుంచి భువికి దిగి వచ్చే అప్స రసలా.... అనుపమ కళ్ళప్పగించి ఆమెను అలా చూనూ్తండి పోయింది....

సరాసరి తన దగ్గరకే వచ్చి "కాఫీ తీసుకో అక్కా" అనే వరకూ అనుపమ ఈ లోకంలోకి రాలేదు.

''అక్కా''

ఎంత మధుర స్వరం! వీణ మీటినట్లు, కోయిల ఆలపించినట్లు.. ఆమె పలికిన,చూపిన ఆప్యాయ తాను రాగాలకు అనుపమ ముగ్ధురాలైంది.... కళ్ళల్లో నీళ్ళు... అప్రయత్నంగానే కాఫీ తీసుకుంది. తనూ ఒకటి తీసుకుని ఆ సుందరీ తనప్రక్కనే సోఫాలోకూర్చున్నది.

"అక్కా! నా పేరు త్రిపురసుందరి. (ఆహా ! పేరెంత బాగా సరిపోయింది!) ఆయన అన్నీ చెప్పారు. నీకు ఈ ఇంటికి నా హృదయ పూర్వక స్వాగతం...."

ఎదురుగా మోహనరావు, చిరు నవ్వుతో, ఆందోళనతో....

అనుపమ మనస్సు పరిపరివిధాల పోయింది.. ఈమెతోనా తనకు పోటీ....! ఈ 'విషయాన్ని' లక్షలో ఒక్కరూ నమ్మరు గాక నమ్మరు.....

అనుపమ సుందరిని ఆప్యాయంగా హత్తుకున్నది. "చాలా సంతోషం చెల్లీ ! నీ పని చూసుకో అమ్మా. తరువాత తీరిగ్గా మాట్లాడు కుందాంలే. పిల్ల లేరమ్మా!"

"ఇంకా రాలేదక్కా. వాళ్ళొచ్చే సరికి మరో గంట పడుతుంది. మీరు మాట్లాడు తూండండి". లోపలికి వెళ్ళి పోయింది.గదంతా బోసిపోయింది. 'చీకటి అలుముకుంది' అన్నా తప్పు లేదేమో !

"అనుపమ గారూ, అలా డాబా పైకి వెళ్ళి కూర్చుందాం రండి "

తనూ అనుసరించింది. డాబా మీద అన్ని రకాల పూలమొక్కలు కుండీల్లో చూడ ముచ్చటగా ఉన్నాయి. చల్లని పిల్ల తెమ్మర వీస్తు న్నది. తనింకా ఆశ్చర్యం నుండి తేరుకోలేదు. తరువాత ఒక ఆలోచన వచ్చాక... మనసు కొంత తేలిక పడింది... నవ్వూ వచ్చింది.

"ఏమిటి నవ్వుతున్నారు"?

అనుపమ నవ్వు ఆపింది. "మోహన రావుగారూ మీ ఆరోగ్యం బాగున్నట్టు లేదు. మొన్నా మధ్య కళ్ళు తిరుగుతున్నాయని చెప్పినట్లు గుర్తు".

మోహనరావు ఖంగుతిన్నాడు. ఏమిటీ అసందర్భపు ప్రశ్న?

"ఎందుకలా అడిగారు? ఇదేనా

జులై 1న గుంటూరులో రమ్యభారతి ఆధ్వర్యంలో జరిగిన చిన్న కథల పోటీల బహుమతి ప్రధానోత్సవ సభలో రచయిత్రి పాలపర్తి జ్యోతిష్మతికి 'సోమేపల్లి' సాహితీ పురస్కారాన్ని అందజేస్తున్న పురస్కార వ్యవస్థాపకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య. చిత్రంలో ప్రముఖ రచయితలు పెద్దిభొట్ల సుబ్బరామయ్య, పాపినేని శివశంకర్, పొన్నూరు శ్రీనివాసులు ఉన్నారు.

మనమిప్పుడు మాట్లాడుకోవలసిన విషయం?"

"అవును. ఇదే మనం మాట్లాడు కోవలసిన విషయం! ఆరోగ్యం కన్నా ఏదీ ఎక్కువ కాదుగా!"

"నేను బాగానే ఉన్నాను కదా"

"నేను నమ్మను. మీరు నన్ను ఆట పట్టించడానికైనా మీ ఇంటికి తీసుకుని వచ్చి ఉండాలి. లేకపోతే మీకు మతి భ్రమించి అయినా ఉండాలి. రెండోదే నిజమని నాకు అనిపిస్తున్నది..."

మోహనరావు పెద్దపెట్టున నవ్వాడు..

అనుపమ నవ్వలేదు, సరికదా చాలా సీరియస్‌గా... "మీరు నన్ను పెళ్ళి చేసుకోవాలను కుంటున్నారా? మేలిమి బంగారాన్ని తలపించే.. రూప లావణ్యాల్లోనూ, మనస్సులోనూ... ఇటువంటి త్రిలోకసుందరిని - నేను త్రిపుర సుందరి అనను- ఇంట్లో పెట్టుకొని - ఈ పొట్టి, లావు, నల్లరూపాన్ని- చరిత్ర హీనురాలిని - ఏం చూసి పెళ్ళి చేసుకుంటారండీ? ఈ సిటీలో ఒక్కరినైనా నమ్మించగలరా, ఇది నిజమని.. మీ పిచ్చి కుదుర్చుకోవడానికి ఎవరైనా సైకియాట్రిస్ట్‌ని సంప్రదించండి. మీపిచ్చి ఇలానే కంటిన్యూ అయితే ఈ అమాయకురాలు,పిల్లలు అన్యాయమై పోతారు"ఇంకాదులిపేసేదే..ఆవేశంలో మాటలు రాలేదు. ఆయాసం తీర్చు కుంటూ ఆగింది....

"మీరిప్పుడు ఏం చెప్పినా వినే స్థితిలో లేరు. నేను చెప్పేది ఒక్కటే. మిమ్మల్ని ఆటపట్టించ డానికి ఇక్కడకు తీసుకుని రాలేదు, నాకు మతీ పోలేదు. నేను మా ఇంటికి మిమ్మల్ని తీసుకొని వచ్చేముందు మీకు చెప్పింది అక్షరాల నిజం..."

"ఏమిటండీ ఆ నిజం?నాలో ఏం చూసి మీరీ నిర్ణయానికి వచ్చారు? మీ భార్య దగ్గర లేనిది, నా దగ్గర ఉన్నది ఏమిటి? ఏదైనా లాజిక్కుకి నిలవాలి కదా?"

"నేను చెప్పాను కదా, మీరిప్పుడు వినే స్థితిలో లేరని. రెండ్రోజులు పోయాక నేను మీ ఇంటికి వచ్చి - మీరు అనుమతిస్తే - అన్ని విషయాలు మాట్లాడుతాను. సరేనా ?"

"సరే. ఇక నేను వెళతాను". లేచింది, కిందకు దిగి వచ్చారు.

"వస్తాను చెల్లీ. తరువాత కలుసు కుందాం.నీ ఆదరాభిమానాలను భద్రంగా నాతో తీసుకొని వెళ్తున్నా"

"భోం చేసి వెళ్ళొచ్చుగా అక్కా..."

"కాదులేఅమ్మా,మళ్ళీ వస్తాగా..."

అనుపమను ఆటోలో ఎక్కించి మోహన రావు తిరిగి వచ్చాడు.

❖ ❖ ❖

అనుకున్న టైముకి అనుపమ ఇంటికి మోహనరావు వచ్చాడు.

"మాది చాలా చిన్న ఇల్లు. ఇక్కడ పుస్తకాలు తప్ప ఏం కనబడవు, అవీ చిందర వందరగా, రండి, కూర్చోండి" కూర్చున్నాడు.

"ఒక్క నిమిషం, కాఫీ తీసుకు వస్తాను".

కాఫీలయ్యాక అసలు విషయంలోకి వచ్చారు.

మొన్న మీరడిగిన ప్రశ్నలకు, వెలి బుచ్చిన అనుమానాలకు నా వివరణలు వినండి, అనుపమా !

"మీరంటున్నట్టు మీరు నా భార్య అంత అందగత్తె కాకపోవచ్చు. ఈ లోకంలో అందం- అదే బాహ్యసౌందర్యం - చాలా మందికి కావాలి. నాకు కావా ల్సింది అది కాదు. అంతః సౌందర్యం. నా ఉద్దేశ్యంలో అది మీకు పుష్క లంగా ఉంది. మీ గతచరిత్ర, మీ రూపలావ ణ్యాలతో నాకు పని లేదు. సాహిత్య ప్రియ త్వంలోనే కాదు, చాలా విషయాల్లో మనటేస్ట్ కలుస్తాయి. భార్యభర్తలంటే ఏమిటి? ఒకరినొకరు అర్థం చేసుకుని పరస్పరం గౌరవించుకుంటూ కాలం గడ పాలి. అది మన ఇద్దరికి ఉందని నేను నమ్ముతాను. అలా గని నా భార్యకి నేనేమీ అన్యాయం చేయడం లేదు. ఆమె సంపూర్ణ అంగీకారంతోనే ఈ పెళ్ళి. అందరం కలిసే ఉంటాం. పిల్లలూ మన పిల్లలే అవుతారు. మీ హృదయ వైశాల్యం గొప్పది. త్రిపుర సుందరిని పిల్లలను నీ అక్కున చేర్చుకోగల విశాలభావం నీకున్నది....."

"నిన్ను నిన్నుగా ప్రేమిస్తున్నాను. దయ చేసి అంగీకరించవలసిందిగా అర్థిస్తున్నాను...."

అనుపమ ఆశ్చర్యానికి అంతు లేదు. మోహనరావుని తేలికగా అంచనా వేసింది. అతని నిర్ణయాన్ని, కోరికను తప్పుగా అర్థం చేసుకున్నది. అతని మనోభావాలు ఎంతో సున్నితమైనవి, ఉన్నతమైనవి. వాటికి తాను తలవంచక తప్పదా ?

"మోహనరావుగారూ... మీరు చెప్పిన దానిని నేను కాదనడం లేదు. నాకింకా మరి కొంత టైం కావాలి. ఈ ఊళ్ళోనే నా కజిన్ ఒకాయన ఉన్నారు. చిన్నప్పటి నుండి నా మన సెరిగిన మనిషి. నేను ఆయనతో మాట్లాడి మీకు ఫోన్ చేస్తాను. మీరూ ఆయనతో మాట్లాడ వచ్చు."

"అలాగే అనుపమగారూ!నా అభ్యర్థనను మీరు సీరియస్‌గా పరిశీలిస్తున్నందుకు ధన్య వాదాలు. మీ ఫోన్ కోసం ఎదురుచూస్తాను."

మోహనరావు వెళ్ళిపోయిన వైపే చూస్తూండిపోయింది, అనుపమ.

❖ ❖ ❖

అనుపమకు తన గతమంతా గుర్తుకు వచ్చి మనసంతా ఆవేదనతో నిండిపోయింది...

కాలేజీలో ఆనందరావుతో స్నేహం, సాన్నిహిత్యం. ఇద్దరూ కలిసి ఇంట్లో వాళ్ళకి చెప్పకుండా ఈ ఊరు వచ్చేయడం.... కొంత కాలం తరువాత అతనితో రిజిస్టార్ ఆఫీసులో తన పెళ్ళి.... తనకు అబార్షన్.... ఇక పిల్లలు పుట్టరని డాక్టర్ చెప్పడం... తన అనారోగ్యం. ఆనందరావు అందమైన తన మేనకోడలి మోజులో పడి తనని నిర్లక్ష్యం చేయడం... ఆఖరికి అతనితో విడాకులు.. మోడులాంటి ఒంటరి జీవితం...

ఇప్పుడీ అనుకోని పరిణామం. అదృ ష్టమా? మరో దురదృష్టమా? భగవంతుడేమి చేయదలచుకున్నాడో !

అనుపమ తన కజిన్ రామకృష్ణతో మాట్లాడి ఇంటికి ఆహ్వానించింది. వచ్చేక మోహనరావు విషయం క్లుప్తంగా చెప్పి అతని సలహా అడిగింది.... రామకృష్ణ కొంత సేపు ఆలోచనలో పడ్డాడు.

"నువ్వు చెప్పిందంతా నిజమైతే, ఇది బాగానే ఉన్న ట్లున్నది. అయితే అతను ఎందుకు నీవైపుకి వస్తున్నాడు?ఒకవేళ నీ ఉద్యోగం చూశా"

"అలాగని నేను అనుకోవడం లేద

న్నయ్యా. అతడు తన తండ్రికి ఒక్కడే కొడుకు. ఆ తండ్రీ గవర్నమెంట్ ఉద్యోగం చేసిన పెన్షనర్. వాళ్ళ ఊళ్ళో వీరికి 50 ఎకరాల పొల ముందట.సొంతఇల్లూను. ఇక్కడా పెద్ద ఇల్లు. ఖాళీస్థలం. ఆయనకు మంచిజీతం, హోదా, కారు - అన్నీ వున్నాయి".

"అన్నీ బాగానే వున్నాయి. నీ ఆలోచన బాగానే వున్నది.అతని ఆఫీసువివరాలు, తండ్రి వివరాలు ఇయ్యి. నేనూ ఎంక్వైరీ చేస్తాను, ఎవరికీ తెలియకుండా, నాకో వారంరోజులు టైమియ్యి. ఆ తరువాతే అతనితో మాట్లాడదాం".

తను అడిగిన వివరాలు తీసుకుని రామకృష్ణ వెళ్ళి పోయాడు. వారం తరువాత తిరిగి వచ్చాడు. "అనుపమా ! నువ్వు చెప్పినవన్నీ నిజమేనని తెలుసుకున్నాను. ఈ విషయంలో మనం ప్రొసీడ్ అవ్వవచ్చని నాకు అనిపిస్తున్నది. మోహనరావుని పిలిపించు...!"

మోహనరావుకి ఫోన్ చేస్తే వచ్చాడు. పరిచయాలయ్యాక అందరూ సంతృప్తికరంగా మాట్లాడుకున్నారు.

సుందరి కన్సెంట్‌తో రిజిష్టార్ ఆఫీసులో పెళ్ళి చేసు కోవడానికి నిశ్చయమైంది.

వారం తరువాత మోహనరావు అనుపమ యింటికి వచ్చాడు.

"మోహనరావుగారూ ప్రత్యేకంగా మనం పెళ్ళి చేసు కోవాల్సిన అవసరం ఉందంటారా?"

"అది మీ ఇష్టం. నా మీద మీకు నమ్మకముంటే -"

"నమ్మకానికి మరో పేరు పెళ్ళి. మీ మీద నాకు ఆ నమ్మకం ఉంది. అందువలన మనం మళ్ళీ పెళ్ళి చేసుకోవాల్సిన అవసరం ఉందనుకోను".

మోహనరావు అంగీకరించాడు.

మంచిరోజుచూసుకుని అనుపమ మోహనరావు ఇంటికి మకాం మార్చేసింది. ఆ ఇంట్లో, పిల్లలతో సహా అందరికీ తలలో నాలుకలా మారింది.

❖ ❖ ❖

కాలగర్భంలో 25 సం॥లు గడిచి పోయాయి. మోహనరావు, అనుపమ కలిసి మంచి లైబ్రరీ తయారు చేశారు. ఆఫీసయ్యాక పుస్తకాలు చదువుకోవ డంలోనే వారిద్దరూ ఎక్కువ కాలం గడిపేవారు. పిల్లలూ, సుందరీ అను పమతో చక్కగా కలిసిపోయారు.

వాళ్ళ జీవితాల్లో పెద్ద అపశ్రుతి; మోహనరావు తాగుడుకి బానిస అవడం. చాలా పెద్ద మనిషి. ఆ మాటకు వస్తే "మంచి" త్రాగుబోతులంతా పెద్దమనుషులే! వారి వలన సమాజానికి అంతగా అపకారం లేదు. వాళ్ళ చావేదో వాళ్ళు చస్తారు. ఇక్కడా అదే జరిగింది. మోహనరావు ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది. అనుపమ ఎంత చెప్పినా తన అలవాటు మార్చుకోలేదు. చుట్టాలింటికి వెళ్ళినా, ఫంక్షన్స్‌కి వెళ్ళినా జేబులో క్వార్టర్ ఉండాల్సిందే! చివరిరోజుల్లో హాస్పటల్‌లో జాయిన్ చేసినా ఫలితం లేక పోయింది. తానెంతో ప్రేమించిన అనుపమను, కుటుంబాన్ని వదిలి తుదిశ్వాస విడిచాడు.

కర్మకాండ అంతా అయింది. ఒక కొడుకు హైదరాబాదులోను, మరొకడు బెంగుళూరులోనూ ఉద్యోగాలు చేస్తున్నారు. బెంగుళూరు అబ్బాయీ వచ్చాడు.

మోహనరావు చనిపోవడానికి కొద్ది కాలం ముందు మంచి ఇల్లు కట్టాడు. వి.ఆర్. యస్ తీసుకున్న అనుపమ డబ్బు, రిటైర్‌మెంటు బెనిఫిట్స్ డబ్బూ, ఆ ఇంటి నిర్మాణంలోనే అనుపమ పెట్టింది.

"గడియారం / ఆగిపోయింది ! / ఆస్తికోసం / అంతర్యుద్ధం మొదలు!"

.... అని ఒక కవి అన్నట్టు కర్మకాండ అయ్యాక అందరి రంగులు బయట పడ్డాయి. తండ్రి మాటకు ఎదురు చెప్పని కొడుకులు ఆయన ఉన్నంతవరకు అనుపమకు అపూర్వ గౌరవం ఇస్తూ వచ్చారు. ఆ తరువాత ఆమె మాటకు విలువేమిటి? దస్తావేజులు తీశారు. ఇల్లు మోహనరావు పేరుమీదే వుంది. ఇల్లు కట్టే ముందు అనుపమని జాయింట్ హోల్డర్‌గా చేరుస్తానన్న మోహనరావు మాటని అప్పుడు అనుపమ ఒప్పుకోలేదు. తనకు ఆ నమ్మకం వుందన్నది.

అనుపమ తనజీవితం అంతా ఆ కుటుంబానికీ, పిల్లల చదువుకీ వెచ్చించింది. పిల్లలను మంచి క్రమశిక్షణలో ఉంచడంతో వాళ్ళు ఈమెను 'మమ్మీ' అంటూ వదిలేవారు కాదు. మోహనరావు ప్రోద్బలంతో వి.ఆర్. యస్ తీసుకుని ఆ డబ్బునీ, పిఎఫ్, గ్రాట్యుటీ - మొత్తం ఈ క్రొత్తఇంటి నిర్మాణంలో పెట్టింది. వాళ్ళతో పాటు ఒక గదిలో ఉంటూ వచ్చింది.

ఇంత చేసినా ఫలితం ! తను మోహనరావు పెళ్ళిచేసుకున్న భార్య కాదు చట్టం దృష్టిలో! అందువలన ఆమెకు ఆ ఇంటి మీద కాని, తను పెట్టిన డబ్బు మీద గాని చట్టప్రకారంగా ఏ రకమైన హక్కులూ లేవు. ఆమెకు ఏదైనా దారి చూపిస్తే, ఇస్తే అది మోహనరావు భార్యా పిల్లల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి వుంటుంది!

నేటి సమా జంలో 'కృతజ్ఞత' ఫస్ట్ క్యాజువాలిటీ ! 'కృతఘ్నత' ఆర్డర్ ఆఫ్ ది డే ! ఉపకారం చేసిన వారిని, వారి ఉపకారాన్ని ఎంత త్వరగా మరిచిపోతే అంత మంచిది. లేకపోతే వాళ్ళకి మరలప్రత్యుపకారం చేయాలి.. ఇంకా ఒక స్టెప్ ముందుకు వెళ్ళి 'ఉపకారికి అపకారం' చేస్తే మరి తిరుగే ఉండదు!

అనుపమ విషయంలో అదే జరిగింది. మోహనరావుతో కలిసి ఉండటానికి ముందు సుందరి కన్సెంటుతో రిజిష్టర్ ఆఫీసులో పెళ్ళి చేసుకోవాలని రామకృష్ణ సలహా ఇచ్చాడు. కానీ తను దానిని పెడచెవిన పెట్టింది. ఫలితం! తన రక్తమాంసాలతో కట్టిన ఇంట్లో- కనీసం ఒక గదిలోనైనా ఉండనివ్వమని అనుపమ వాళ్ళను అభ్యర్థించింది. తాను (కనకపోయినా) కంటికి రెప్పలా చూసి విద్యాబుద్ధులు నేర్పిన పిల్లలే అనుపమను మెడబట్టి బయటకు గెంటేశారు!

శ్రీశ్రీ బులిటెన్ - 2

విడుదలైంది.

కావాల్సిన వాళ్ళు

సంప్రదించవలసిన ఫోన్

నెంబరు

శ్రీశ్రీ సాహిత్యనిధి

98485 04649